మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :339 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 09-05-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## తెలంగాణ సరిహద్దుల్లో రక్తపుటేర్లు



ములుగు జిల్లా వాజేడు అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో పోలీసులు ఎదురుదాడికి దిగారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్ల పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అధికారులు. కాగా, నక్సల్స్ దాడిలో మరణించిన జవాన్ల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయింది. మృతి చెందిన పోలీసులకు నివాళులు అర్పించేందుకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర పోలీసు అధికారులు వరంగల్ చేరుకున్నారు.మావోయిస్టు దాడిలో మృతి చెందిన ముగ్గురు గ్రౌహౌండ్ జవాన్లు %=ా×% శ్రీధర్, సందీప్, పవన్ కల్యాణ్‌గా అధికారులు గుర్తించారు. వీరంతా 25 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం. ఎంజీఎం మార్చురీలో ముగ్గురి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు తరలించారు. అయితే, ల్యాండ్ మైన్స్ పేలడం వల్ల జవాన్లు మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. నిజానికి, నక్సల్స్ కురిపించిన బుల్లెట్ల వర్షానికే జవాన్లు మృతి చెందినట్లు పోస్టుమార్టం నివేదికలు వెల్లడించాయి. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారం రావడంతో గ్రౌహౌండ్స్ అధికారులు కూంబింగ్ నిర్వహించేందుకు వెళ్లారు. అదే సమయంలో హఠాత్తుగా చంద్రన్న నేతృత్వంలోని మావోయిస్టు దళం కాల్పులకు దిగింది. సుమారు నాలుగు గంటల పాటు భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు గ్రౌహౌండ్స్ జవాన్ల పరిస్థితి విషమంగా ఉంది. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌లో చంద్రన్నతో సహా 8 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ప్రస్తుతం పేరూరు - లంకపల్లి అడవుల్లో యుద్ధవాతావరణం కొనసాగుతూనే ఉంది.

## పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ధ్వంసం.

పాకిస్తాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. %ా%-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌తో పాక్ మిస్సైల్స్ నిర్వీర్యం చేసిన భారత్ పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ధ్వంసం చేసింది. పాక్ లోని కీలక నగరాలే టార్గెట్‌గా భారత్ డ్రోన్ల దాడి చేస్తోంది. అయితే, ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌పై విదేశాంగ, రక్షణ శాఖ సంయుక్తంగా ప్రెస్‌మీట్ నిర్వహించి సంచలన విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్ గురించి మహిళా అధికారి కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. భారత్‌పై జరిగిన ప్రతి దాడిని తిప్పికొట్టామన్నారు.ఉత్తర, పశ్చిమ భారత్ లోని 15 ప్రాంతాలపై దాడులకు పాక్ యత్నించిందని అయితే వాటిని సమర్థంగా తిప్పికొట్టామన్నారు. పాకిస్తాన్ మిస్సైల్స్ పేల్చేశామని వివరించారు. లాహోర్ లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసం చేశామన్నారు. పాక్ సంయమనం పాటిస్తూ తమ ఒప్పందాలను గౌరవిస్తేనే తాము కూడా ఉద్రిక్తతలను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోమని, సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. అయితే, దేశ సార్వభౌమత్వాన్ని, పౌరుల భద్రతను కాపాడుకోవడంలో ఏ మాత్రం రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.



## మిస్ వరల్డ్ పోటీలు..

హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. ఈ పోటీలు హైదరాబాద్‌లో జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో వందకు పైగా దేశాల నుంచి అతిథులు, ప్రపంచ మోడల్స్, పలు పరిశ్రమలకు చెందిన సినీనటలు కూడా భాగ్యనగరానికి రానున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ హైదరాబాద్‌లో అతిథుల భద్రతకు సంబంధించి పలు కీలక విషయాలను వెల్లడించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఇవాళ(గురువారం) గజారావ్ భూపాల్ మాట్లాడారు. మిస్ వరల్డ్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ వెల్లడించారు.వారికి కేటాయించిన హోటల్స్ వద్ద కూడా భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ చెప్పారు. అతిథులు



2లో

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది



సూర్యాపేట : జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులు చేశారు. ఈ దాడిలో 26 మంది అన్యాయంగా చనిపోయారు. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఖండించారు. పాకిస్తాన్ చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే పాకిస్తాన్‌కు ధీటైన సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్‌మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.చెప్పినట్లుగానే పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.తాజాగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు.

## తెలంగాణ మిరప రైతులకు గుడ్ న్యూస్!



తెలంగాణ మిరప రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముందస్తు జోక్యంతో మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం లోని పీడీపీ ద్వారా తెలంగాణలోని మిరప రైతులకు మోడీ ప్రభుత్వం మద్దతు అందించింది. మిరప రైతులు సాగు ఖర్చు కంటే తక్కువ ధరకు పంటను అమ్మాల్సి రావడంతో, ఈ అంతరాన్ని పూడ్చుడానికి ఈ మద్దతు ధరను ఇవ్వనున్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పథకం తెలంగాణలో అమలు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. అవసరమైన చర్యలు ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ శాఖను ఆదేశించింది. తెలంగాణలో మిర్చి రైతుల నష్టాలను ఆపడానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని

## దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు:

హైదరాబాద్, మే 08: ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు ఆయన వివరించారు.భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు

2లో



# తెలంగాణ మిరప రైతులకు గుడ్ న్యూస్!

కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. ఖమ్మం, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మిర్చి అధికంగా పండుతుంది. కానీ ప్రస్తుతం, ఈ రైతులు తమ ఉత్పత్తి ఖర్చు కంటే తక్కువ ధరకు మిరపకాయలను అమ్ముకోవాల్సి వస్తోందని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కూడా ఒక అభ్యర్థన వచ్చింది. ఈ నేపథ్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అంచనా వేసిన మిరప ఉత్పత్తి 6,88,540 మెట్రిక్ టన్నులలో 1,72,135 మెట్రిక్ టన్నులను (అంటే 25 శాతం) రక్షించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చు మధ్య వ్యత్యాసాన్ని కవర్ చేస్తారు. %వీ×రా% కింద మిరపకాయ రేటు క్వింటాలుకు రూ. 10,374గా నిర్ణయించబడింది. ప్రారంభంలో, రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50-50 శాతం ఆర్థిక భారాన్ని భరిస్తాయి. కొంతమంది బ్రోకర్లు క్వింటాలుకు రూ. 5,000 నుండి రూ. 6,000 వరకు చాలా తక్కువ ధరకు రైతుల నుండి మిర్చిని కొనుగోలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేరాయి. ఈ కేసులలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్ట చర్య తీసుకోలేదు. అందువల్ల, కిషన్ రెడ్డి ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమోదించబడిన వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ) మార్కెట్ల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించే రైతులకు మాత్రమే ఈ పథకం ప్రయోజనం లభిస్తుంది. ఈ పథకం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన విస్తృత చొరవ ప్రధాన మంత్రి అన్నదాత ఆయి సంక్రాంతి అభియాన్ లో భాగం. మార్కెట్ ధరలు పడిపోవడం వల్ల కలిగే నష్టాల నుండి రైతుల ఆదాయాన్ని రక్షించడం దీని లక్ష్యం.

# దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు:

చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## గొడిశాల పద్మ సోమయ్యగౌడ్ కుటుంబ సభ్యులు..



**నమస్తే హైదరాబాద్ (అడ్డగుడూరు) :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూరు మండలం జానకిపురం గ్రామానికి చెందిన గొడిశాల పుష్పమాల సోమయ్యగౌడ్ దంపతుల చిన్న కుమారుడు నాగరాజుగౌడ్ ప్రియాంకల వివాహం వరంగల్ ఎనుమాముల లోని శుభం గార్డెన్స్ లో గురువారం ఘనంగా జరిగింది ఈ వివాహానికి నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గొడిశాల సోమయ్యగౌడ్ ,పద్మ, నికిత కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బంధువులు గొడిశాల మహేష్ గౌడ్ ,గొడిశాల శివ దుర్గ గౌడ్ తీగల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురిపించారు. ఇవాళ(గురువారం)కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలు..

స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా పెట్టామని చెప్పారు. అనుమతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శిస్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సీఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించామని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండబోతుందని.. దానికి అనుగుణంగా భద్రత పరమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ గజారావ్ భూపాల్ పేర్కొన్నారు.

# కనీస వేతనం ఇవ్వాలని మే 25న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

### ఘట్కేసర్ మున్సిపల్ లో సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు నేతలు



**ఘట్కేసర్ మే 8 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఆఫీసులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని, ఘట్కేసర్ మున్సిపల్ ఆఫీసులో సమ్మె నోటీసులు ఇచ్చిన సిఐటియు నేతలు.

చింతల యాదయ్య, ఎన్ సబిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కనీస ప్రాథమిక హక్కులు కూడా లేకుండా చేస్తుందని చెప్పారు, భారత రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డ హక్కులను కాలరాస్తున్నారని, వందేళ్లుగా కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెడుతుందని విమర్శించారు. తక్షణమే లేబర్ కోళ్లను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ప్రతి కార్మికుడి కనీస వేతనం 26,400 ఇవ్వాలని తీర్పు వచ్చిందని, కానీ పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండా వెట్టిచాకిరి బానిస చేయించుకుంటున్నారని విమర్శించారు. ఘట్కేసర్ మండలం పరిధిలోని విలీన గ్రామాలకు మున్సిపల్ కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారిందని తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మే 20న సార్వత్రిక సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ బాలరాజు, సిహెచ్ సత్యమ్మ, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో నూతన కురుమ సంఘం ఎన్నిక

## అధ్యక్షులుగా దయ్యాల లింగయ్య, ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేష్, మహేందర్



**ఘట్కేసర్ మే 8 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ గ్రామం నూతన కురుమ సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఘట్కేసర్ కురుమ సంఘం ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా దయ్యాల లింగయ్య, ఉపాధ్యక్షులుగా దయ్యాల వెంకటేష్, బిట్కూరి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల సతీష్, సహాయ కార్యదర్శులు బైరా కరుణాకర్, చీర పరశురాం, బిర్లా మల్లేష్, కోశాధికారిగా దయ్యాల రమేష్, కార్యవర్గ సభ్యులు దయ్యాల నరసింహ, దయ్యాల కిషోర్, బైరా సుధాకర్, యోగ్గ నవీన్, బైరా రమేష్, సలహాదారులు దయ్యాల గట్టయ్య, దయ్యాల గణపతి, దయ్యాల శంకర్, అంజయ్య, దయ్యాల కుమార్, దయ్యాల భరత్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ కురుమ సంఘం అభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

## వంగాల చిన్న యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి చెందిన వంగాల చిన్న యాదయ్య ఇటీవల మృతి చెందగా. పదవరోజు కావడంతో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు, అధికారి ప్రతినిధి సుడిగేలా హనుమంతు, ఆలకుంట్ల యాదగిరి, కొల్లూరు సోమయ్య, పానుగంటి కృష్ణ, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా పల్ల సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్ల సుందర్ రాంరెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా కప్పి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు, కాడబోయిన సోమన్న, మాజీ ఉప సర్పంచ్ అన్వర్, మేడ దయాకర్, ఎడమ నరసింహ రెడ్డి, శ్రీకాంత్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## పల్లా సుందర్ రాంరెడ్డి కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు పల్లసుందర్ రాంరెడ్డికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ కోసం పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నారని తెలిపారు, ప్రజల కోసం కొట్లాడే నాయకుడు సుందర్ రాం రెడ్డి అని అన్నారు, ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి సోమయ్య, కూతాటి నరసింహులు, ఆలకుంట్ల యాదగిరి, రామ్ సింగ్ , తదితరులు, పాల్గొన్నారు.

## చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ ను కలిసిన కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ ను గురువారం మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విద్యుత్ దీపాల నిర్వహణ నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు పై ముఖ్యంగా హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు పనులను వేగవంతం చేయాలనీ కోరారు.గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ స్టాండింగ్ కమిటీ దృష్టికి ఈ విషయాలను చర్చించాలని కూడా ప్రణాళిక వేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ వెంట నాయకులు అభిషేక్ గౌడ్,ఎలక్ట్రికల్ ఎస్ఈ మమత ఉన్నారు.



## హైదరాబాద్ మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** టెక్నాలజీ, ఈబుక్స్, ఆన్లైన్ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం ఆయన వివేకానందనగర్ లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లో నిర్వహించనున్న హైదరాబాద్ మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డిజిటల్ యుగం పెరిగింది. అందరూ మొబైల్, ట్యాబ్స్ , కంప్యూటర్లలో తమకు కావాల్సిన పుస్తకాలు చదివేస్తున్నారు. సమాచారం సైతం సేకరించుకుంటున్నారు. కానీ ఎంత డిజిటలైజేషన్ పెరిగినా అచ్చు పుస్తకానికి మాత్రం ఆదరణ తగ్గడంలేదని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ నెల 16 నుంచి 25వ పదిరోజుల బుక్ ఫెయిర్ జరుగుతుందని పది రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తక ప్రియులు, విద్యార్థులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్ తెలంగాణ బుక్ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్డీవై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్లలో ఆయుర్వేద క్లినిక్ ప్రారంభించిన రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, మందుల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా అన్నారు. నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందు ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాచీన వైద్య చికిత్సలు ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద హాస్పిటల్ ను అందరికీ అందుబాటులో ఉండేలా నల్లగండ్లలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయుర్వేద చికిత్స ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు.ఎంతోకాలంగా ఆయుర్వేద చికిత్స విధానాలను అనుసరిస్తున్నారని, తద్వారా 35 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వానికి సేవలందించానన్నారు. మానసిక, శారీరక రుగ్మత లతో పాటు దీర్ఘకాలిక రోగాలకు సైతం మెరుగైన వైద్య చికిత్సలు ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు ప్రదీప్



నోరి అన్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఋణాలివ్వాలి

### బిఎస్పి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్

**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 08)** సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఋణాలివ్వాలని బిఎస్పి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం అర్వపల్లి మండల కేంద్రంలో ఎంపీడీఓ గోపి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలకు మరియు మైనార్టీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా భూమి లేకుండా వెనుకబడిపోయిన ప్రజలు కనుక వారికి సిబిల్ స్కోర్ ఉండాలంటే అది ఏవిధంగా సాధ్యపడుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరుద్యోగులు ఉపాధి కోసం ఎన్నో ఆశలు పెట్టుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు



చేసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లబ్ధిదారులను తగ్గించేందుకు కొర్రీలు పెడుతున్నదని,సిబిల్ స్కోర్ చూసిన తర్వాతే రుణాలు అందజేస్తారన్న ప్రచారంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు ఆందోళన చెందుతున్నారని అన్నారు.సిబిల్ స్కోర్ పేరుతో సగం మందిని అనర్హులుగా ప్రకటించి కేవలం కొందరికి మాత్రమే ఇచ్చి పథకాన్ని అమలు చేశామని గొప్పలు చెప్పుకునే ప్రయత్నంలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆరోపించారు.అదేవిదంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను కాపాడుకోవడం కోసం వారికి అనుకూలమైన వారికి మాత్రమే ఇస్తున్నారని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైన లబ్ధిదారుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ ఎర్ర రాంబాబు,జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ, నోటిఫికేషన్ మరియు టీచర్స్ పోస్టింగ్ ల విషయాలలో మాజీ సైనికులకు న్యాయం చేయాలి....




నమస్తే హైదరాబాద్ :
రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు నోటిఫికేషన్ లో మాజీ సైనికులకు రెండు శాతం రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలని మరియు ఉపాధ్యాయుల బదిలీల విషయంలో మాజీ సైనికులకు మరియు సైనికుల భార్యలకు గతంలో చేసినట్లే ప్రిఫరెంషియల్ కేటగిరి కింద బదిలీలు చేపట్టాలి అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అమరావతిలో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు నీ కలిసి వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ అచ్చెన్నాయుడు వెంటనే స్పందించి మాజీ సైనికుల సమస్యల గురించి విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకు వెళ్తాను అని హామీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ, మంగళవారం రాత్రి భారతీయ సైనిక దళాలు పాకిస్తాన్ పై చేసిన మెరుపుదాడులు గురించి ప్రత్యేకంగా చర్చించి, ఇక ముందు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ప్రతి చర్యలలోనూ మాజీ సైనికులు భాగస్తులు కావటానికి సిద్ధంగా ఉన్నాము అని అదే

## రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి.

నమస్తే హైదరాబాద్ : బాపట్ల లో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ప్రశంసించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితర



## కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమం తనిఖీ



నమస్తే హైదరాబాద్ :
మెదరమెట్ల గ్రామ సచివాలయం నందు జరుగుతున్న ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు శిక్షణ ఇస్తున్న తీరును, హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. పూర్తిస్థాయిలో మహిళలు శిక్షణకు ఎందుకు హాజరు కాలేదని వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. శిక్షణకు హాజరు కాని వారి స్థానంలో కొత్తవారిని రీప్లేస్ చేయాలని సూచించారు. వీటిల్లో ఎలాంటి సిఫార్సులు ఉండవని ఆయన చెప్పారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు కార్పొరేషన్ నుంచి రుణ సౌకర్యం ఉంటుందని ఈడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పం అని ఆయన పేర్కొన్నారు. ఆగస్టులో మరో విడత లో మహిళలకు కుట్టు మిషన్లపై శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లక్ష్మీకాంత్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదర హరిబాబును పరామర్శించిన కంభం మండల మాజీ జెడ్పీటిసి సభ్యులు జయసింహా రెడ్డి, జాకీర్ హుస్సేన్

నమస్తే హైదరాబాద్ : ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన ప్రకాశం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబును కంభం మాజీ జెడ్పీటిసి సభ్యులు గోగులదిన్నె జయసింహారెడ్డి, సయ్యద్ జాకీర్ హుస్సేన్ లు పరామర్శించడం జరిగింది. ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా నాయకుడు, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి పెద్ద కర్మకు అమ్మనబ్రోలు గ్రామంలో హాజరైన జయసింహా రెడ్డి, జాకీర్ హుస్సేన్ లు ఆయకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి ఈదర హరిబాబును పరామర్శించి ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. హరిబాబును పరామర్శించిన వారిలో మాజీ శాసనసభ్యులు చెంచు గరటయ్య కూడా ఉన్నారు.....





## జడ్పీ సీఈవో చిరంజీవి పర్యటన


నమస్తే హైదరాబాద్ : మండల%శీ%లోని కొండముడుసుపాలెం గ్రామపంచాయతీ, మహిళా మార్ట్ ను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి చిరంజీవి గురువారం పరిశీలించారు.డి ఎల్ డి ఓ నూతన భవన నిర్మాణానికి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో స్థలాన్ని ఆయన సందర్శించారు.ఆయన వెంట ఎంపీడీవో రత్న జ్యోతి, తదితరులు ఉన్నారు.

## టెన్త్ మెరిట్ విద్యార్థులకు పురస్కారం!




నమస్తే హైదరాబాద్ :
కంభం: గత మార్చిలో జరిగిన, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలందు, అత్యధిక మార్కులు సాధించిన, ప్రకాశం జిల్లా కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల కాపు సామాజిక వర్గానికి చెందిన 9 మంది మెరిట్ విద్యార్థులను, శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం వారు, తమ సంఘ కార్యాలయంలో దుశ్శాలువ, మెమొంటోలతో సత్కరించారు. ఏబీసీ మండలాలకు చెందిన, కాత్వా యూనిట్ వారు, ఒక్కో విద్యార్థికి, 500 రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.. ఇదే తరహాలో ఇంటర్మీడియట్ నందు కూడా, మరిన్ని ఉత్తమ మార్కులను సాధించి, తల్లిదండ్రులకు సామాజిక వర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు తోట కోటేశ్వరరావు, కార్యదర్శి. రఘువీర్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, కాసుల పాండు, ఉపాధ్యక్షులు సురే ప్రసాద్, కురంగి మల్లికార్జున, సిరిగిరి కొండలరావు, ఓ సి హెచ్ నరసింహులు, మామిళ్ల చంద్రశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు....

## పాక్ సైన్యం కాల్పుల్లో భారత జవాన్ మృతి



నమస్తే హైదరాబాద్ :
పూంచ్ సెక్టార్ దగ్గర పాక్ బలగాల కాల్పులు ఈ కాల్పుల్లో దినేష్‌కుమార్ అనే జవాన్ మృతి

## ప్రజా పద్దుల కమిటీ సమీక్ష సమావేశము







నమస్తే హైదరాబాద్ : ,ఢిల్లీలోని పార్లమెంట్ భవనం లో ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ కె సివేణుగోపాల్ ఆధ్వర్యంలో సమీక్షసమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశములో కమిటీ మెంబెర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# దశదినకర్మ కార్యక్రమము

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ ; ,సంతనూతలపాడు నియోజకవర్గం అమ్మనబ్రోలు గ్రామంలో బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి , నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దశదినకర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వీరయ్య చౌదరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.


## చిన్నారులను దీవించిన వేగుంట రాణి



నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు నియోజకవర్గ రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు వేగుంట రాణి దిడుగు గ్రామ నాయకులు బబ్బుల నరేష్ కుమారుడు కుమార్తె నూతన వస్త్ర బహుకరణ సందర్భంగా చిన్నారులకు తన ఆశీర్వచనాలు అందజేశారు ఈ సందర్భంగా చిన్నారులు కలకాలం నిండా నూరేళ్లు వర్ధిల్లాలని ఆమె దీవించారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం అమరావతి గ్రామంలోని ధరణికోటలో జేబి గార్డెన్స్ నందు నిర్వహించారు

## పిడుగుపాటు వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించిన చీరాల ఎమ్మెల్యే

నమస్తే హైదరాబాద్ : చీరాల: చీరాల ఆదివారం 04-05-2025 భారీ వర్షానికి పిడుగు పడటం వలన రెండు ఎద్దులు ఒక బర్రె చనిపోయినాయి ఈ విషయాన్ని వెంటనే చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దృష్టికి తీసుకుని వెళ్లడం వలన తక్షణమే స్పందించి అధికారులు ని పిలిపించి అక్కడ రైతుల సమస్యని తెలుసుకొని వెంటనే ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెక్ రూపంలో ఇవ్వడం జరిగింది. పాత చీరాల కొత్తపాలెంలో పిట్టు పోతురాజు అనే రైతు రెండు ఎద్దులపై పిడుగు పడి చనిపోవుగా వారికి 80,000/- పాత చీరాల కొత్తపాలెం లో నాయుడు మనోహర్ రెడ్డి అనే రైతు గేదపై పిడుగు పడి చనిపోగా వారికి 50,000/- హరి ప్రసాద్ నగర్ లో నీ శ్రీనివాసరెడ్డి అనే రైతు గేదపై పిడుగు పడి చనిపోగా వారికి 50,000/- కొత్తపేట లో కటకం మహేశ్వరరావు అనే రైతు గేదపై పిడుగు పడి చనిపోగా వారికి 50,000/- . ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎమ్మార్వో మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియ చేశారు.



# నేటి నుంచి బండి సుల తిరణాల ఉత్సవాలు ప్రారంభం





నమస్తే హైదరాబాద్ : మండలం లోని గుత్తి అనంతపురం కాసేపల్లి గ్రామాల మధ్యలో వెలిసిన సుంకులమ్మ ముత్యాలయ్య ఆలయ వద్ద బేస్తవారం నుంచి తిరుణాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ రెండు గ్రామాల ప్రజలే కాకుండా మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా జరుపుకుంటారు ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేలా పోలీసు యంత్రాంగం కట్టిది డ్డమైన పద్ధతి ఏర్పాటు చేపట్టారు అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులు కోరారు బండి సుల రథాన్ని విశ్వభాలతో పామిడి మండలం రామరాజు పల్లి నుంచి కాసేపల్లి మీదుగా లాగిస్తారు ఇలా మూడు రోజులు పాటు రథాన్ని లాగించి శనివారం సుంకులమ్మ ముత్యాలయ ఆలయాల వద్ద రతాన్ని ఉంచుతారు అక్కడ తిరుణాల ఉత్సవం ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# విద్యార్థిని నాగూర్ బికి ప్రతిభా పురస్కారం

నమస్తే హైదరాబాద్ : : పల్నాడు జిల్లా పెదకూరపాడులో మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ నాగపూర్ బీకి గ్రామీణ ప్రాంత పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచనందుకు విద్యార్థి వికాస వాహిని(వి.వి.వి) సంస్థ వారు ఇచ్చే ప్రతిభా పురస్కారాన్ని విశ్వకవి రవీంద్రుని 165 వ జయంతి సందర్భంగా విజయవాడలోని రామమోహన గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత శాసన సభ్యులు డా%శ్రీశ్రీ%మండలి బుద్ధప్రసాద్ కుమారుడు మండల వెంకట్రామ్, ప్రపంచ తెలుగు రచయితల సంఘ అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ జి.వి.పూర్ణచందు, విద్యార్థి వికాస వాహిని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వేములపల్లి కేశవరావు,ఆ సంస్థకు చెందిన మర్రి శ్రావణి,ఇంకా వివిధ రంగాల ప్రముఖుల పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. శ్రీమతి జి.రామరత్నం చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఈ మెరిటోరియస్ అవార్డులను విద్యార్థి వికాస వాహిని సంస్థ వారు అందజేశారు. ఈ పురస్కారాన్ని అందుకున్న నాగూర్ బీని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,ఉపాధ్యాయులు,పీసి చైర్మన్ జి.పున్నారావు,గ్రామ పెద్దలు అభినందించారు.












# పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా





నమస్తే హైదరాబాద్ : : పల్నాడు జిల్లా సత్తనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలంలోని గొల్లపాడు మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గురువారం పాల్గొన్నారు రిబ్బన్ కట్ చేసి బంకుని ఎమ్మెల్యే ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు బంకు యజమానులు ఎమ్మెల్యే కన్నాను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ వ్యాపారం మంచి అభివృద్ధిలోకి రావాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# కావలిఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవ మహిళా ప్రాణం

నమస్తే హైదరాబాద్ : ,పట్టణంలోని మాగుంట పార్వతమ్మ రోడ్డు పై రక్తపు మడుగులో అపస్మారక స్థితి లో పడి ఉన్న వృద్ధ మహిళను గుర్తించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెంటనే తన కారు దిగి, వృద్ధ మహిళను పరిశీలించి వెనువెంటనే ఆటోను పిలిచి ఎక్కించి హాస్పిటల్ కు పంపి తన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. సత్వరం స్పందించిన కారణంగా ఎక్కువ రక్త స్రావం కాకపోవడంతో వృద్ధ మహిళకు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.



## అందంగా పెదకూరపాడు చెరువు కట్ట



నమస్తే హైదరాబాద్ : : పెదకూరపాడు గ్రామంలోని మంచినీటి చెరువు కట్ట అందంగా రూపురేఖలు సంతరించుకుంది స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో కట్టను సుందరంగా నాయకులు తయారు చేశారు చక్కని కొబ్బరి చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్కు అనుకూలంగా గ్రామస్తులకు ఉపయోగపడుతుంది కట్టమీద మండల పార్టీ అధ్యక్షులు  అర్తిమల్ల రమేష్ తన భార్య నళిని జ్ఞాపకార్థం గ్రామస్తులు సాయంత్రం పూట ఏళ్లలో కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేశారు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## గుంతల మయంగా రామాపురం అత్తలూరు రోడ్డు



నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలంలోని రామాపురం గ్రామం నుండి అమరావతి మండలంలోని అత్తులూరు గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులకు హింసను కలిగిస్తుంది రామాపురం నుండి అత్తలూరు వరకు రోడ్డంతా పెచ్చులు పెచ్చులుగా లేచిపోయి ప్రయాణికులను ఆవేదనకు గురిచేస్తుంది ఈ రోడ్డులో ఎల్లాలంటే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు అధికారులు స్పందించి రోడ్డు మార్గం సుగుమం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు గురువారం కోరారు

## నూతన వస్త్ర బహుకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి మండలం ధరణికోట లోని జేబీ గార్డెన్స్ లో జరిగిన దిడుగు గ్రామ నాయకులు బొబ్బల నరేష్  కుమారుడు మరియు కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరైనారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన సతీమణి లావణ్య ఈ సందర్భంగా చిన్నారులకు తమ ఆశీర్వాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది విష్ణు, జానీ, శౌర్యయ, భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యం కారణంతో జనసేన నేత మూర్తి.



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు తోటకూర శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## వివాహ వేడుకకు హాజరైన కొమ్మాలపాటి శ్రీధర్



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం పెద్దపాలెం గ్రామంలో బొంతు వెంకటేశ్వరరావు కుమారుడు వివాహ సందర్భంగా వారి నివాసానికి వెల్లి నూతన వరుడుని ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

## ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి పీహెచ్‌డీ డిగ్రీ



నమస్తే హైదరాబాద్ : ౧,ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ ఆరిఫ్ విద్యుత్ పంపిణీ వ్యవస్థల విద్యుత్ నాణ్యత మెరుగుదలపై పరిశోధనలు చేసి పీహెచ్‌డీ డిగ్రీ సాధించారు. ఆయన పంజాబ్ రాష్ట్రం ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుంచి "మెటా హ్యూరిస్టిక్ సాంకేతికాలతో పంపిణీ వ్యవస్థలలో పంపిణీ యెరుకల సరైన వినియోగం ద్వారా పవర్ క్వాలిటీ మెరుగుదల" అనే అంశంపై పరిశోధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ, "ఆరిఫ్ మే 8న యూనివర్సిటీ నుంచి తన పీహెచ్‌డీ ప్రొవిజనల్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు. మా కళాశాల అధ్యాపకులు పరిశోధనల వైపు ముందుకు వెళ్లేందుకు నిరంతరంగా ప్రోత్సాహం అందిస్తోంది. ఇది విద్యా నాణ్యత మెరుగుదలకు దోహదపడుతుంది" అని అన్నారు.టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఆరిఫ్ పరిశోధన సమయంలో 5 అంతర్జాతీయ జర్నల్ పబ్లికేషన్లు, 3 అంతర్జాతీయ కాన్ఫరెన్సులు, 1 పెటెంట్ నమోదు చేయడం విశేషం. ఇది వ్యక్తిగతంగా ఆయన విజయమే కాకుండా, సంస్థ ప్రతిష్టను కూడా పెంచుతుంది" అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, "ఆరిఫ్  సాధించిన విజయం ఇతర అధ్యాపకులకు ఆదర్శంగా నిలుస్తుంది. విద్యా రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మా దృష్టిని ఇది బలంగా ప్రతిబింబిస్తోంది" అని అన్నారు.ఆరిఫ్ తన పరిశోధనకు సహకారం అందించిన గైడ్‌గా డా. సురేష్ కుమార్ సుదబత్తుల, కో–గైడ్‌గా డా. సచిన్ మిశ్రాకు మరియు ప్రకాశం కళాశాల యాజమాన్యానికి ఆరిఫ్ కృతజ్ఞతలు తెలిపారు.ఆరిఫ్ విజయం తెలిసిన వెంటనే వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, ఆర్ అండ్ డి డీన్ యం. లక్ష్మణ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.




## నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి

నమస్తే హైదరాబాద్ : చీరాల మండలం పాత చీరాలలోని  శ్రీ పోలేరమ్మ, పోతురాజు స్వామివార్ల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని రామానంద సరస్వతి స్వామి వార్ల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## మాజీ సర్పంచ్ మానం గురవయ్యను పరామర్శించిన దారపనేని

నమస్తే హైదరాబాద్ :
కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం గురవయ్యను గురువారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన గురవయ్య విజయవాడలోని కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి వచ్చారు. దారపనేని, మానం గురవయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై సమాచారం అడిగి తెలుసుకుని ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు.మిరియం సుబ్బరాయుడు, దారపనేని నరసింహారావు, మానం వెంగళరావు, బొడ్డు రవి, నాగం నాగరాజు తదితరులు మానం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.



## అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు

పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు ఏపీ మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుందని 2014 ఏపీ పునర్విభజన చట్టంలో కేంద్రం పేర్కొంది. పదేళ్ల తర్వాత ఏపీ తమ రాజధానిని ఏర్పాటు చేసుకుంటుందని విభజన చట్టంలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఏపీ రాజధానిగా అమరావతిని ప్రకటించి ముందుకు వెళ్లింది. 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు తమ విధానమని ముందుకు వెళ్లడంతో 2019 నుంచి 2024 వరకు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కొనసాగింది. అమరావతి ఏకైక రాజధాని విధానంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి ఎన్డీఏ కూటమి ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇటీవల ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి నిర్మాణ పనులను రీలాంచ్ చేసింది. ప్రధాని పర్యటనకు ముందు రాజధాని రైతులు సీఎం చంద్రబాబును కలిసి అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరారు, ఈ అంశంపై కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏపీ పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కేంద్రాన్ని కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది.





పవన్ కల్యాణ్ ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉన్నారు. హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి చేయడం, ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడటం... మాత్రమే కాదు.. ఓజీ పరంగానూ ట్రెండ్ అవుతున్నారు పవర్‌స్టార్. ఇంతకీ ఆ విషయం ఏంటి?ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన క్షణాలు రానే వచ్చాయి. హరిహరవీరమల్లు షూటింగ్‌కి గుమ్మడికాయ కొట్టేశారు. క్రిష్ మొదలుపెట్టిన ప్రాజెక్టును జ్యోతికృష్ణ కంప్లీట్ చేశారు. ఫైనల్ షెడ్యూల్‌లో సెట్లో త్రివిక్రమ్ కూడా కనిపించారు.ఫ్రెండ్లీగా వచ్చారా? లేకుంటే వీరమల్లుకు ఏమైనా హెల్ప్ చేశారా? అనే చర్చ ఎలాగూ నడుస్తోంది. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ సెలబ్రిటీల గురించి పవన్ కల్యాణ్ ప్రస్తావించిన తీరు సూపర్ అంటూ ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్.పనిలో పనిగా ఓజీ గురించి కూడా మాట్లాడుకుంటున్నారు. ఈ నెల్లోనే ఓజీ షెడ్యూల్‌కి హాజరు కానున్నారు పవర్‌స్టార్. ఈ మూవీలో షర్ట్ లెస్ సీన్స్ చేయడానికి పవర్‌స్టార్ ఓకే చెప్పారన్నది వైరల్ న్యూస్. కెరీర్ బిగినింగ్‌లో అలా కనిపించారు పవన్.ఇన్నాళ్ల తర్వాత మళ్లీ తమ అభిమాన హీరో అలా కనిపించడానికి ఒప్పుకున్నారంటే, కంటెంట్ బలంగా ఉంటుందని మాట్లాడుకుంటున్నారు పవర్ సైనికులు.

## ఆపరేషన్ సిందూర్‌పై సినిమా.

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారతదేశం పాకిస్తాన్‌లోకి ప్రవేశించింది. మే 6 రాత్రి భారత సైన్యం పాకిస్తాన్ , పీఓకేలోని అనేక ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న సంస్థలను నేల మట్టం చేసింది. దీంతో పాకిస్తాన్ చాలా భయపడుతోంది, ఆ తర్వాత ఆ దేశ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ భరత్ పై పలు ఆరోపణలు చేశారు. భారతదేశంపై తాము దాడులు చేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు కూడా. అయితే ఈ రోజు అంటే భారత వైమానిక దాడి జరిగిన ఒక రోజు తర్వాత.. ఆపరేషన్ సిందూర్ పై సినిమా తీయడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. 'ఆపరేషన్ సింధూర' సినిమా టైటిల్ రిజిస్టర్ చేయడానికి నిర్మాతల మధ్య పోటీ జరుగుతోంది.ఈ రేసులో ఏ చిత్రనిర్మాతలు ముందున్నారంటే

ఇటీవల బాలీవుడ్ హంగామాపై ఒక నివేదిక ప్రచురించబడింది. 'ఆపరేషన్ సింధూర్' గురించి సమాచారం వెలువడిన వెంటనే వివిధ చిత్ర నిర్మాణ సంస్థలు రంగంలోకి దిగాయి. ఆయన తన ప్రతినిధిని ఆ చిత్ర సంస్థకు పంపి 'ఆపరేషన్ సింధూర్' అనే టైటిల్‌ను నమోదు చేశారు. నివేదిక ప్రకారం మహావీర్ జైన్ కంపెనీ ఈ రేసులో ముందంజలో ఉంది. మొదట టైటిల్‌ను నమోదు చేసింది.

అంతేకాదు జీ స్టూడియోస్, టి-సిరీస్ కూడా ఈ పేరుని రిజిస్టర్ చేసుకున్నాయి.వీరు ఈ రేసులో మూడు, నాల్గవ స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ టైటిల్ కోసం ప్రముఖ దర్శకుడు మధుర్ భండార్కర్ కూడా రిజిస్టర్ చేసుకున్నారని కూడా వెల్లడించారు. ఈ రేసులో ఏ చిత్రనిర్మాతలు ముందున్నారంటే

ఇటీవల బాలీవుడ్ హంగామాపై ఒక నివేదిక ప్రచురించబడింది. 'ఆపరేషన్ సింధూర్' గురించి సమాచారం వెలువడిన వెంటనే వివిధ చిత్ర నిర్మాణ సంస్థలు రంగంలోకి దిగాయి. ఆయన తన ప్రతినిధిని ఆ చిత్ర సంస్థకు పంపి 'ఆపరేషన్ సింధూర్' అనే టైటిల్‌ను నమోదు చేశారు. నివేదిక ప్రకారం మహావీర్ జైన్ కంపెనీ ఈ రేసులో ముందంజలో ఉంది. మొదట టైటిల్‌ను నమోదు చేసింది. అంతేకాదు జీ స్టూడియోస్, టి-సిరీస్ కూడా ఈ పేరుని రిజిస్టర్ చేసుకున్నాయి.వీరు ఈ రేసులో మూడు, నాల్గవ స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ టైటిల్ కోసం ప్రముఖ దర్శకుడు మధుర్ భండార్కర్ కూడా రిజిస్టర్ చేసుకున్నారని కూడా వెల్లడించారు.




## ఈ టీ తాగితే రోజంతా ఎనర్జీ ఉంటుంది.నీరసం అనేది ఉండదు..!



బెల్లం వాడి టీ తయారు చేస్తే మృదువైన తీపితో పాటు ప్రత్యేకమైన రుచి కూడా వస్తుంది. ఇది సహజమైన తీపి కావడం వల్ల శరీరానికి హానికరం కాని విధంగా పని చేస్తుంది. రసాయన పదార్థాలు లేకుండా తయారయ్యే బెల్లం శరీరానికి మంచిదిగా పరిగణించబడుతుంది. ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్లు బాగా లభ్యమవుతాయి. ఇవి శరీరంలో పేరుకుపోయే హానికర రసాయనాల నష్టం ను ఎదుర్కొని ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరిస్తాయి. శరీరం బలపడటానికి ఇవి అవసరం. చలికాలం లేదా ఒత్తిడిలో ఉన్నప్పుడు రోగనిరోధకతను పెంచటానికి బెల్లం టీ దోహదపడుతుంది.ఇంకా ఇందులో ఉండే ఐరన్ వల్ల రక్తహీనత సమస్యలు తగ్గే అవకాశం ఉంది. బెల్లం రెగ్యులర్ గా తీసుకుంటే హిమోగ్లోబిన్ స్థాయి మెరుగవుతుంది. ఇది ముఖ్యంగా మహిళలకు ఉపయోగకరంగా ఉంటుంది. అనేమియా వంటి సమస్యల నివారణకు సహజ మార్గంగా ఈ టీని చూసుకోవచ్చు.


జీర్ణక్రియ సజావుగా జరిగేందుకు బెల్లం ఉపశమనం ఇస్తుంది. ఇది జీర్ణాశయాన్ని శుభ్రంగా ఉంచి ఆహారాన్ని సులభంగా జీర్ణించేందుకు దోహదం చేస్తుంది. బెల్లం టీ తాగినప్పుడు అజీర్ణం, బ్లోటింగ్ వంటి ఇబ్బందులు తక్కువగా ఉంటాయి. దీనివల్ల కడుపు తేలికగా అనిపిస్తుంది.పంచదార తీపి వేగంగా రక్తంలో చక్కెరను పెంచుతుంది. కానీ బెల్లం తీపి మెల్లగా విడుదలవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి సమతుల్యంగా ఉంటుంది. దీనివల్ల మధుమేహ బాధితులు కూడా దీనిని పరిమితంగా తాగవచ్చు. శక్తి స్థాయిని నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. బెల్లంలో ఉండే వేడి చేసే గుణాల వల్ల గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. చలికాలంలో బెల్లం టీ తీసుకుంటే శరీరం వెచ్చగా ఉంటుంది. ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తగ్గడానికి కూడా ఇది సహాయపడుతుంది. సహజంగా వేడిని పెంచే లక్షణం ఉండడం వల్ల చలికాలంలో రోగనిరోధక శక్తి పెరగడానికి బెల్లం టీ చాలా మంచిది. ఇలా బెల్లంతో చేసిన టీ తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది.

## పహల్గాం ఎఫెక్ట్.. భారీగా పెరిగిన కుంకుమ పువ్వు ధర..




కుంకుమ పువ్వు.. చాలా ఖరీదైన సుగంధ ద్రవ్యం.. చాలా రకాల వంటల్లో ఉపయోగిస్తారు. కేవలం వంటకు మాత్రమే కాదు.. సహజ సౌందర్య సాధనంగా కూడా ఉపయోగిస్తారు. బిర్యానీ, స్వీట్లు, పాయసం తయారీలో ఎక్కువమంది తప్పనిసరిగా వాడుతుంటారు. అసలే ఖరీదైన ఈ కుంకుమ్మ ఇప్పుడు ధర ఇప్పుడు మరింతగా పెరిగింది. ఏకంగా బంగారాన్ని తలదన్ని దూసుకుపోతోంది. కేజీ కుంకుమ పువ్వు ధర ఇప్పుడు రూ.5 లక్షలకు చేరుకోవడం గమనార్హం. ఇందుకు కారణం ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..కశ్మీర్‌లో ఎర్ర బంగారం అని పిలుచుకునే ఈ కుంకుమ పువ్వు ధరకు ఒక్కసారిగా మన దేశంలో రెక్కలొచ్చాయి. పహల్గాం ఉగ్రదాడి ఎఫెక్ట్‌తో కుంకుమ పువ్వు ధర ఆకాశన్నంటుతోంది. ఎందుకంటే ఈ కుంకుమ పువ్వు ఎక్కువగా పహల్గాం ప్రాంతాల్లోనే పండిస్తారు. ఇప్పుడ ఉగ్రదాడి తర్వాత అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారిపోయాయి. వ్యాపారం, వాణిజ్యం అన్ని అక్కడ ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టుగా పరిస్థితి మారిపోయింది. అందులో భాగంగానే కుంకుమ పువ్వు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా ధరలు చుక్కలంటుతున్నాయి. ఇకపోతే, కుంకుమ పువ్వును తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. చాలా రకాల అనారోగ్య సమస్యలకు కుంకుమ పువ్వు చక్కటి పరిష్కారంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఆస్తమా, మలబద్ధకం, కాన్సర్, గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా అడ్డుకుంటుంది. కుంకుమ పువ్వుతో డిప్రెషన్, నిద్రలేమి సమస్య కూడా దూరమవుతుందని చెబుతున్నారు.

## ఆర్సీబీలో ఏం జరుగుతోంది..?











ఐపీఎల్ 2025 చివరి దశకు చేరుకుంది. ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి దాదాపు 7 జట్లు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఇంతలో పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు భారీ షాక్ తగిలింది. నిజానికి ఆర్సీబీలోని ముగ్గురు బిగ్ మ్యాచ్ విన్నర్లు అకస్మాత్తుగా గాయపడ్డారు. దీంతో ఈ సారి కూడా ట్రోఫీని గెలుచుకోవాలనే వారి కల కలగానే మిగిలిపోతుందనే భయం ఆర్సీబీ అభిమానుల్లో కలుగుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆర్సీబీ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌ల్లో 8 గెలిచింది. కేవలం మూడింటిలో మాత్రమే ఓటమిని చవిచూసింది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో ఒక్కటి గెలిచినా అధికారికంగా ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది.అయితే ఇటువంటి పరిస్థితిలో టీమ్‌లోని ముగ్గురు కీలక ఆటగాళ్లు గాయపడటం ఆర్సీబీని కలవరపెడుతోంది. కెప్టెన్ రజత్ పాటిదార్, ఓపెనర్ ఫిల్ సాల్ట్, ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ గాయాలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే గాయంతో దేవదత్ పడిక్కల్ జట్టుకు పూర్తిగా దూరం అయ్యాడు. అతని స్థానంలో మయాంక్ యాదవ్‌ను తీసుకుంది ఆర్సీబీ. అయితే పైన చెప్పుకున్న నలుగురు ఆటగాళు ప్రస్తుతం ఫామ్‌లో ఉన్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ రజత్ పాటిదార్ వేలికి గాయమైంది. దీంతో అతను లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ఆడటం డౌటే. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ఫిల్ సాల్ట్ వైరల్ జ్వరం కారణంగా గత రెండు మ్యాచ్‌లు ఆడలేకపోయాడు.

అతను ఇంకా జ్వరం నుండి పూర్తిగా కోలుకోలేదు. అతని స్థానంలో జాకబ్ బెథెల్‌ను జట్టులో చేర్చారు. గత మ్యాచ్‌లో బెథెల్ అద్భుతమైన హాఫ్ సెంచరీ చేశాడు కాబట్టి ఒక ప్లేస్ అయితే సేఫ్. ఆర్సీబీలో మ్యాచ్ విన్నింగ్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ భుజం గాయం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. అతను తదుపరి మ్యాచ్‌లో ఆడటం కూడా సందేహాస్పదంగా మారింది. దీనితో పాటు %జూఖ% పై తుఫాను ఇన్నింగ్స్ ఆడిన ఆల్ రౌండర్ రొమారియో షెపర్డ్ వెస్టిండీస్ తరపున ఆడేందుకు టోర్నీ చివర్లో అంటే ప్లే ఆఫ్స్ మొదలయ్యే టైమ్‌కి ఆర్సీబీని వీడే ఛాన్స్ కనిపిస్తోంది. సో.. ప్లే ఆఫ్స్‌లో ఈ నలుగురు లేకుండా ఉంటే.. ఆర్సీబీ కచ్చితంగా బలహీన పడే ఛాన్స్ ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..